RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 01 బుధవారం సంపుటి : 28 సంచిక : 100



## ఒక్క అవకాశం ఇవ్వండి

### - టిడిపి అభ్యర్థి కందుల

2 లో

# నమ్మక ద్రోహులను దరి చేరనివ్వవద్దు





### - తాటిపర్తి చంద్రశేఖర్

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: ప్రస్తుతం రాష్ట్రంలో అధికారం కోసం పలువురు ప్రయత్నిస్తున్నారని వారికి కుర్చీ మడతపెట్టి మరి సమాధానం ఇద్దామని నమ్మకద్రోహం చేసే పార్టీలను, నాయకులను నమ్మవద్దని వైఎస్ఆర్సిపి అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మండలంలోని గొల్లవిడిపి గ్రామంలో ఆయన మంగళవారం సాయంత్రం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రచారానికి హాజరైన తాటిపర్తికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. పూలమాలలు, శాలువాలు, డీజేలతో ప్రజలు ఆయనను ఆహ్వానించారు. ఈ సందర్భంగా తాటిపర్తి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న నాయకుడు మన జగనన్న ఒకవైపు, అడ్డగోలు హామీలతో ఎలాగైనా అధికారం చేపట్టాలని చూస్తున్న పెత్తందారులు మరోవైపు ఎదురుచూస్తున్నారు అన్నారు. గతంలో చంద్రబాబు 600 పై చిలుకు హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన ఆయన చేసిన అవలంబించిన విధానం రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఎలాగైనా సరే అడ్డగోలు హామీలతో అధికారం చేపట్టడమే లక్ష్యంగా చంద్రబాబు హామీలు ఇచ్చారని వాటిని నమ్మేస్థితిలో రాష్ట్ర ప్రజలు ఏనాడు లేరన్నారు. జగనన్న అలివిగాని హామీలు ఇవ్వడం ఆయనకు చేతకాదని ఇచ్చిన ప్రతి హామి అమలు పరచడమే ఆయన ధ్యేయమన్నారు. 2019 ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని 99 శాతం అమలు చేసిన ఏకైక నాయకుడు, ఏకైక ప్రభుత్వం మన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మాత్రమే అన్నారు.మీకు నేను మేలు చేకూర్చితేనే తనను ఆదరించాలని కోరిన, కోరుతున్న ఏకైక నాయకుడు జగనన్న మాత్రమే అన్నారు. తాను అధికార పీఠం కోసం మేనిఫెస్టో విడుదల చేయలేదని కేవలం రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే అనువైన హామీలు ఇచ్చినట్లు ఆయన తెలియజేస్తున్నారని తాటిపర్తి అన్నారు. ప్రతిపక్ష హెూదా లేని ప్రత్యర్థి వర్గాలు వారికి రానున్న రోజుల్లో ఓట్లు పడవని విషయాన్ని గమనించి అలవి గాని హామీలను అమలు చేస్తామంటూ మరో మారు రాష్ట్ర ప్రజలు మోసం చేయడానికి సంసిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.నాటి బాబు 2014 ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేసిన విధానాన్ని రాష్ట్ర ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం వారికి రాష్ట్ర ప్రజల మద్దతు లేదని తెలియడంతో రాష్ట్రంలోని అన్ని పార్టీలతో కుమ్మక్కు కావడమే కాక ఒక్కడిపై యుద్ధాన్ని ప్రకటించారని కానీ జగనన్న ఒక్కరు కాదని రాష్ట్రంలోని ఐదున్నర కోట్ల మంది ప్రజల ఆశీస్సులు ఆయనకు ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రతిపక్షాల రూపేన కౌరవులు 100 మంది ఉన్న అర్జునుడి కి శ్రీకృష్ణుని వలే ఓటర్ దేవుళ్ళు జగనన్న పక్షాన ఉన్నారని ఆయన అన్నారు.

2 లో

## నాలుగో వార్డు లో డాక్టర్ కనకదుర్గ ప్రచారం

### - షంషేర్ ఆలీబేగ్ తో కలిసి ఎన్నికల ప్రచారం




అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని 4వ వార్డు లో మంగళవారం సాయంత్రం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థి

2 లో

## మాగుంట... ముత్తుముల సమక్షంలో

# టిడిపిలో చేరిన సమాజ్ వాది పార్టీ మహిళా నాయకురాలు

అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణంలో ఒంగోలు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి ల సమక్షంలో సమాజ్ వాది పార్టీ మహిళా నాయకురాలు అడపాల నాగమణి గిద్దలూరు నియోజకవర్గంలో స్థానిక నాయకుడైన అశోక్ రెడ్డి గెలుపు కోసం తనవంతు కృషి చేస్తానని మద్దతు తెలియజేస్తూ, 50 కుటుంబాలతో సహా తెలుగుదేశం పార్టీలో చేరారు.

మిగతా 2 లో



# ఒక్క అవకాశం ఇవ్వండి

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్, తర్లుపాడు: మండల కేంద్రము తర్లుపాడు గ్రామం లో మార్కాపురం టిడిపి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి మంగళవారం ప్రచార రథం పై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వండి మార్కాపురం నియోజకవర్గం ప్రజలకు అండగా ఉంటూ అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, యూత్ అధ్యక్షులు మేకల వెంకట్,తర్లుపాడు గ్రామ అధ్యక్షులుగౌతుకట్ల సుబ్బయ్య, జనసేన అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, కాళంగి శ్రీనివాసులు,మాజీ కోఫ్షన్ అఫ్రోజ్,బీజేపీ అధ్యక్షులు గాయం నారాయణ రెడ్డి, టిడిపి నాయకులు ఈర్ల పెద్ద కాశయ్య, ఈర్ల వెంకటయ్య,గోసు నరసింహ, అంగిరేకుల బాలకోటయ్య, గోసు వెంకటేశ్వర్లు, కుందురు చిన్న కాసిరెడ్డి, కుందురు సత్యనారాయణ రెడ్డి,గుఱ్ఱపూసల నరసింహ, గొల్లపల్లి జాన్,వనపర్తి నాగేంద్ర,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మక ద్రోహులను దరి చేరనివ్వవద్దు

**మొదటి పేజీ తరువాయి**

ప్రస్తుతం రాష్ట్రంలో ప్రతి చోట తామేదో చేరికలు చేపడుతున్నామని వాపును చూసి బలుపు అంటూ ప్రతిపక్షాల సంబరపడుతున్నాయని జగనన్న చేపట్టిన ప్రతి సంక్షేమ పథకం ప్రతి పేద వాడి దరిచేరిందని వారంతా రానున్న రోజుల్లో జగనన్నకు మద్దతు తెలియజేయడం జగమెరిగిన సత్యం అన్నారు. కొందరు తమ పార్టీలో చేరికలు అధికంగా జరుగుతున్నాయని ప్రకటనలు చేసినంత మాత్రాన రానున్న రోజులలో ప్రతి పేదవాడు జగనన్నకు మాత్రమే మద్దతు తెలియజేస్తారని ఈ సందర్భంగా తాటిపర్తి అన్నారు. అనంతరం గ్రామంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మే 13న జరగనున్న ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నను ఎర్రగొండపాలెం శాసనసభ్యులుగా బరిలో నిలిచిన తనను ఆదరించి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కొప్పర్తి చిన ఓబులరెడ్డి,సర్పంచ్ రామావత్ అరుణబాయి, ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్ లతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టిడిపిలో చేరిన సమాజ్ వాది పార్టీ మహిళా నాయకురాలు

**మొదటి పేజీ తరువాయి**

గిద్దలూరు అసెంబ్లీకీ సమాజ్ వాది పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్దిగా నామినేషన్ దాఖలు చేసిన నాగమణి, నిన్నటి రోజు తాను వేసిన నామినేషన్ ను విత్ డ్రా చేసుకొని, మంగళవారం ఉదయం మాగుంట, ముత్తుముల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ మహిళలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, వారి రాజకీయ ఎదుగుదలకు, సామాజిక అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులకు అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

## నాలుగో వార్డు లో డాక్టర్ కనకదుర్గ ప్రచారం

**మొదటి పేజీ తరువాయి**

చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాలు డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, ముస్లిం మైనార్టీ నాయకులు షంషీర్ అలీబేగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.










అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# గరుడ వాహనంపై విహరించిన చెన్నకేశవ స్వామి









## - అలరించిన కోలాటాలు
## - తరలివచ్చిన భక్తులు

అగ్ని న్యూస్, మార్కాపురం:
శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం తెల్లవారుజామున స్వామి వారు తనకు ప్రతిపాత్రమైన గరుత్మంతునిపై ఆసీనులై పురవీధులలో విహరించారు. స్వామి వారి దివ్య మంగళ స్వరూపాన్ని తలకించేందుకు భక్తులు తండలుగా తరలివచ్చారు. స్వామి వారి యొక్క వాహనం ముందు మహిళలు చిన్నారులు చేసిన కోలాటాలు భక్తులను ఉత్సాహపరిచాయి. బడా వీధుల్లో స్వామివారి యొక్క దర్శనం కోసం భక్తులు తరలిరావడంతో ప్రధాన ప్రాంతాలని భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు ఉత్సవమూర్తులను నేత్ర పర్వంగా అలంకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ పెనుగొండ కేశవరావు ధర్మకర్తలు గోపాన్ని హరిహరరావు సుబ్బారెడ్డి సురేంద్ర తదితరులు ఉత్సవ నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి గోలమారు శ్రీనివాసరెడ్డి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.వాహన సేవలో గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, పలువురు కౌన్సిలర్లు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.







ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth
01 బుధవారం , మే 2024

# పురం లో కుక్కల స్వైరవిహారం



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని శివాజీ నగర్ రెండో లైన్ లో పిచ్చి కుక్కలు స్వైరవిహారం చేశాయి. మంగళవారం రాత్రి పాదచారుల పై దాడి చేయడం తో నలుగురికి గాయాలయ్యాయి. గాయాలు అయిన ఆ నలుగురు గవర్నమెంట్ హాస్పిటల్ నందు చికిత్స కోసం వెళ్లడం జరిగింది. దీనిపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని శివాజీ నగర్ రెండో లైన్ ప్రజలు కోరుతున్నారు.

# ఎర్రబాలెం లో టీడీపీ ఇంటింటి ప్రచారం



అగ్ని న్యూస్, కంభం: కంభం మండలం ఎర్రబాలెం గ్రామంలో ఇంటింటికి తిరిగి టిడిపి, జనసేన, బిజెపి మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి, మే 13న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న ముత్తుముల అశోక్ రెడ్డి,ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాస రెడ్డి కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీడీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి సోదరుడు ముత్తుముల జగన్నాథ్, కంభం రెయిన్ బో సూపర్ మార్ట్ యజమాని, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకుడు గోనా చెన్నకేశవులు (రిటైర్డ్ ఆర్మీ) పాల్గొన్నారు.

# చల్లని మజ్జిగతో దాహార్తిని తీరుస్తున్న చలివేంద్రం

- మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏపీయం పిచ్చయ్య చొరవతో ప్రతిరోజు మజ్జిగ
- మండలంలో సేవా కార్యక్రమాలతో ముందుంటున్న ఏపీయం పిచ్చయ్య కు పలువురు ప్రశంసలు










అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్రమైన తర్లుపాడు బస్టాండ్ సెంటర్ నందు జిల్లా కలెక్టర్, డిఆర్డిఏ పిడి ఆదేశాల మేరకు మండల మహిళా సమైక్య వారి ఆధ్వర్యంలో వెలుగు ఏపీఎం పిచ్చయ్య చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ప్రారంభోత్సవం డిఆర్డిఏ ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ బాబు,ఇంచార్జ్ ఎంపీడీవో బి.చంద్రశేఖర రావు, ఎస్బిఐ మేనేజర్ దేవరకొండ బాబు, ఆల్ఫా గ్లోబల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు ఎన్.విజయభాస్కరరావు చేతుల మీదుగా ఏప్రిల్ 19న ప్రారంభిచడం జరిగింది.ఎస్బిఐ వారి సహకారంతో దేవరకొండ బాబు ఆధ్వర్యంలో వేసవికాలం అంతా ప్రజలకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది.ఆల్ఫా గ్లోబల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు ఎన్.విజయభాస్కరరావు ఆధ్వర్యంలో తొలిరోజు మజ్జిగ ఏర్పాటు చేశారు, అయితే అంతటితో ఆగకుండా ప్రతి రోజు చల్లని మంచి నీరుతో పాటు చల్లని మజ్జిగ అందించాలని వేసవి తాపానికి బాటసారులు అల్లాడుతున్నారని గ్రహించిన తర్లుపాడు ఏపీయం పిచ్చయ్య దాతల సహాయంతో ప్రతిరోజు వేసవి కాలం అయిపోయేదాకా చల్లని మజ్జిగ పంపిణీ చేస్తామని పిచ్చయ్య తెలిపారు.అందులో భాగంగా నేడు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ సహకారంతో మజ్జిగ పంపిణీ చేశారు.పలువురు ప్రజాప్రతినిధులు,ప్రజలు బాటసారులు చల్లని మజ్జిగతో చలివేంద్రం ఏర్పాటు చేసిన వెలుగు కార్యాలయం ఏపీయం పిచ్చయ్య కు ప్రశంసలు తెలుపుతున్నారు.

# చెవిరెడ్డి...అన్నా.. ల గెలుపు లక్ష్యంగా ఛైర్మన్ చిర్లంచర్ల ప్రచారం





అగ్ని న్యూస్, మార్కాపురం:మార్కాపురం పట్టణంలోని 11 , 12 వార్డ్ లలో మునిసిపల్ ఛైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గెలుపు కొరకు గడప గడపకు తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వచ్చే ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్ రెడ్డి ని గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు కు తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమములో కౌన్సిలర్లు,ఇంచార్జీలు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)